క్లుప్తంగా

ముదిరాజ్‌లు రాజకీయ చైతన్యం సాధించాలి



ఇందల్వాయి: ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రాజకీయ కుట్రకు ముదిరాజ్‌లు బలవుతూనే ఉన్నారని, ఇకనైనా మేల్కొని రాజకీయ చైతన్యం సాధించాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి పిలుపునిచ్చారు. ఇందల్వాయిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ముదిరాజ్‌లను, వారి సమస్యలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు. ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు కుల గణన హామీ ఇచ్చి, మూడు ఎమ్మెల్యే టికెట్‌లు కేటాయించిన కాంగ్రెస్‌కే ముదిరాజ్‌లు మద్దతు తెలపాలన్నారు. నాయకులు గంగాధర్, గంగాధర్, ప్రవీణ్, ప్రశాంత్ ఉన్నారు.

బీసీల రాజ్యం తెచ్చుకుందాం



నిజామాబాద్‌నాగారం: బీసీలకు ఎక్కువ సీట్లు ఇచ్చిన బీజేపీని గెలిపించి బీసీ రాజ్యాధికారం తెచ్చుకుందామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణకు బీసీని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎన్నికల్లో బీసీలంతా కమలం గుర్తుకు ఓటేసి బీసీని సీ ఎం చేస్తామన్న బీజేపీ వెంట నిలవాలన్నారు. మారేపల్లి లక్ష్మణ్,బండారు పద్మావతి, మిర్యాల శ్రీలత, బలరాం, మడత కిషోర్ పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



జక్రాన్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం వివిధ పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. కలిగోట్, మనోహరాబాద్, పడకల్, మునిపల్లి గ్రామాల్లో రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి సతీమణి వినోదిని ప్రచారం నిర్వహించారు. చేతి గుర్తుకు ఓటు వేసి భూపతిరెడ్డిని గెలిపించాలని కోరారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా మనోహరాబాద్‌లో జెడ్పీటీసీ తనుజారెడ్డి, సికింద్రాపూర్‌లో ఎంపీపీ విమల, పడకల్‌లో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పుప్పాల శ్రీనివాస్, జక్రాన్‌పల్లిలో పార్టీ అధ్యక్షుడు నట్ట బోజన్నలు ప్రచారం చేపట్టారు.

ప్రజలు మార్పు కోరుతున్నారు

తెయూ(డిచ్‌పల్లి): రాష్ట్రంలో ప్రజలు గత ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టారని, ఈసారి మార్పు కోరుకుంటున్నారని ఎస్ఎస్‌యూఐ తెయూ అధ్యక్షుడు కొమిరె శ్రీశైలం పేర్కొన్నారు. తెయూ న్యూ బాయ్స్ హాస్టల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీని ఓడించడమే ఎస్ఎస్‌యూఐ లక్ష్యమన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు మద్దతు తెలపాలని కోరారు. నాయకులు రాజేందర్, నవీన్, పరమేష్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఇందూరు వాసులు

నిజామాబాద్‌నాగారం: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన పోటీల్లో అతి తక్కువ సమయంలో 108సార్లు సూర్యనమస్కారాలు చేసి ఇందూరు యోగా సాధకులు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించారు. ఈసందర్భంగా యోగా సాధకులు గిరీష్‌కుమార్, సుభాష్‌చంద్రబోస్,కిరణ్‌కుమార్,రాజేంధర్,శ్రీనివాస్, పద్మ ఆకుల, ప్రశాంతి, రవళి, ప్రియాంక, ప్రసన్నలను సోమవారం దయానంద యోగ కేంద్ర ప్రతినిధులు అభినందించారు.

కారుపై రాళ్ల దాడి

ఖలీల్‌వాడి: నగరంలోని ఆటోనగర్‌లో ఓ ఇంటి ముందు నిలిపిన కారుపై గుర్తుతెలియని వ్యక్తులు స్కూటీపై వచ్చి రాళ్లతో దాడి చేసినట్లు బాధితుడు షేక్‌సుజాత్‌అలీ సోమవారం తెలిపారు. వారిని పట్టుకోవడానికి ప్రయత్నించగా వ్యక్తి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు.

సిమెంట్ బెంచీల వితరణ

డిచ్‌పల్లి: మండలంలోని ధర్మారం(బి) గ్రామానికి చెందిన లక్ష్మీ ఆగ్రో ఏజెన్సీస్ యజమాని అలపర్తి సాంబశివరావు రూ.50వేలు విలువ గల 20 సిమెంట్ బెంచీలను సోమవారం వీడీసీకి అందజేశారు. వీడీసీ చైర్మన్ తలారి సాయిలు, ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజేష్, ఉపాధ్యక్షుడు సర్వరాజు, బుడిక నాగరాజు, సొసైటీ చైర్మన్ రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి చేశా.. ఆదరించండి!

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్ గుప్తా
- నగరంలో పార్టీ శ్రేణుల బైక్ ర్యాలీ



ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న గణేశ్‌గుప్తా



నగరంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

నిజామాబాద్‌నాగారం: నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బిగాల గణేశ్‌గుప్తా అన్నారు. నగరంలో సోమవారం ఆయన పార్టీ కార్యకర్తలు, నాయకులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. వినాయక్ నగర్ హనుమాన్ జంక్షన్ నుంచి పులాంగ్, ఆర్ఆర్ చౌరస్తా, వర్ని చౌరస్తా, ఖిల్లా రోడ్, నెహ్రూ పార్క్, గాంధీ చౌక్, దేవి రోడ్, శివాజీ చౌక్, సంజీవయ్య కాలనీ మీదుగా సుభాష్ నగర్ తెలంగాణ తల్లి చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీలో బిగాల మాట్లాడుతూ.. ప్రజలు కారు గుర్తుకు ఓటువేసి మరొకసారి అవకాశం ఇవ్వాలన్నారు. నగరంలో అభివృద్ధి చేసిన తీరును వివరించారు. మేయర్ నీతూకిరణ్, మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్, సూదం రవిచందర్, సత్య ప్రకాష్, సిర్ప రాజు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి



గడ్కోల్‌లో బాజిరెడ్డికి బోనాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు



గన్నారంలో మాట్లాడుతున్న బాజిరెడ్డి గోవర్ధన్

- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ/ఇందల్వాయి/ధర్పల్లి/నిజామాబాద్ రూరల్: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి కోసం మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని పార్టీ రూరల్ అభ్యర్థి, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. ధర్పల్లి, సిరికొండ మండలంలోని గడ్కోల్, రామడుగు, హుస్సేన్‌నగర్, సిరికొండ,కొండూర్,ఇందల్వాయి మండలం గన్నారం, రూరల్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో మహిళలు బోనాలతో బాజిరెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా నా సొంత మండలమైన సిరికొండను ఎంతగానో అభివృద్ధి చేశానని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయడమే కాకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. అర్హులైన మిగితా వారందరికీ దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రుణమాఫీ ఖచ్చితంగా ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని చెప్పిన ప్రజలు నమ్మె పరిస్థితుల్లో లేరన్నారు. మరోమారు తనకు అవకాశం ఇవ్వాలని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ వీజీగౌడ్, సంబరి మోహన్, జెడ్పీటీసీలు జగన్, మాన్‌సింగ్, సుమనరెడ్డి, ఎంపీపీలు సారిక హనుమంత్‌రెడ్డి, రమేష్ నాయక్, నాయకులు శ్రీనివాస్, రాజేందర్, గోపి, సురేందర్, గంగారెడ్డి, సుభాష్, అన్వేష్, అంజయ్య, దాసు, కుమార్, రఘు, గంగాధర్, ముస్కె సంతోష్, మీసాల మదుకర్, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం

- అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ



అర్సపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న షబ్బీర్‌అలీ



మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో అభివాదం చేస్తున్న షబ్బీర్‌అలీ, సంఘ ప్రతినిధులు

ఖలీల్‌వాడి: దళితులకు కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని, ఇందిరాగాంధీ ద్వారా దళితులకు గుర్తింపు వచ్చిందని అర్బన్ కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్‌అలీ అన్నారు. నగరంలోని మున్నూరు కాపు కల్యాణ మండపంలో సోమవారం మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో షబ్బీర్‌అలీ పాల్గొని, మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ దళితుడికే అధ్యక్ష పదవీ ఇచ్చిందన్నారు. మాదిగల ఆగ్రహం చవిచూస్తే ఏ రాజకీయ పార్టీకైన అధికారం పగటి కలే అవుతుందన్నారు. దళితులను సీఎం కేసీఆర్ మోసం చేశారన్నారు. రాష్ట్రంలో బందిపోటు రాజ్యం నడుస్తుందని, భూ కబ్జాలు, కమీషన్లు, లిక్కర్‌తో రాజ్యమేలుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ కన్ను గజ్వేల్ భూములపై పడి కబ్జా చేశారని, ఇప్పుడు కబ్జా చేయడానికి భూములు మిగల్లేదన్నారు. దళితులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని, వారికి పూర్తి అన్యాయం జరిగిందన్నారు. దళితులు కాంగ్రెస్‌తోనే ఉంటారన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, నిజామాబాద్‌ను కాపాడుకుందామన్నారు. అలాగే అర్సపల్లి బురుజు వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ షబ్బీర్ అలీ పాల్గొని ప్రచారం నిర్వహించారు.

కాంగ్రెస్‌లో చేరిక

నగర అరె కటిక సంఘం గౌరవ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు గోగికర్ సాయ్యాజి లాల్, తన 200 మంది అనుచరులతో కలిసి సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. వారికి షబ్బీర్‌అలీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నవభారత్ యువజన సంఘం అధ్యక్షుడు అరుణ్ రాజ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి



ధర్పల్లిలో మాట్లాడుతున్న భూపతిరెడ్డి



సిరికొండలో ర్యాలీలో పాల్గొన్న మహిళలు

- నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి భూపతిరెడ్డి

సిరికొండ/ధర్పల్లి: రూరల్ నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏమాత్రం అభివృద్ధి చేయలేదని, ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చి, గెలిపిస్తే అభివృద్ధి చేస్తానని పార్టీ రూరల్ అభ్యర్థి డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. సిరికొండ, కొండూర్‌లో సోమవారం ఆయన మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రచారంలో భూపతిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ వస్తే పింఛన్లు బంద్ అయితాయని బీఆర్ఎస్ వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.నాలుగు వేల పింఛన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మండవ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరోధించడానికి, కావాల్సిన మార్పు కొరకే పార్టీ మారాల్సి వచ్చిందని పేర్కొన్నారు. మహిపాల్ తండాకు చెందిన పలువురు భూపతిరెడ్డికి విరాళం అందజేశారు. అలాగే ధర్పల్లి మండల కేంద్రంతోపాటు సీతాయిపేట్, గోవింద్‌పల్లి, గుడి తండా, ఇంద్రనగర్ తండా, చెరువు తండా, కాలేజ్ తండాలో భూపతిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నాయకులు గడీల రాములు, బాకారం రవి, విద్యాసాగర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాయన్న, ఆసిఫ్, రమేష్, జీజీఆర్, వెంకటేశ్వర్‌రెడ్డి, రాజారెడ్డి, ఆర్మూర్ బాలరాజు, చెలిమేల నర్సయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

జక్రాన్‌పల్లి/ఇందల్వాయి : మేఘ్యానాయక్ తండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ధరిసింగ్, పలువురు గిరిజనులు, లక్ష్మాపూర్ గ్రామ సర్పంచ్ రమావత్ కైలాస్ సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిజామాబాద్ రూరల్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ భూపతి రెడ్డి సమక్షంలో కైలాస్ 50 మంది యువకులతో పార్టీలో చేరారు. భూపతిరెడ్డి వారికి పార్టీ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. నగేష్‌రెడ్డి, ఆనంద్, ఇమ్మడిగోపి, సాయరెడ్డి, అనంత్‌రెడ్డి, అప్పాల రాజన్న,నవీన్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కర్నం మోహన్ , గంగాధర్, ఒడ్డెరాజు, సురేందర్ పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక దీపోత్సవం

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ రూరల్: అర్బన్, రూరల్‌లోని శైవక్షేత్రాల్లో సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయాల్లో మహిళలు దీపాలు వెలిగించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఈ ఏడాది పౌర్ణమి ఆదివారం మధ్యాహ్నం వచ్చి సోమవారం మధ్యాహ్నం వరకు ఉండటంతో కొంతమంది ఆదివారం రాత్రి, మరికొందరూ సోమవారం ఉదయం కార్తీక దీపాలు వెలిగించి, తులసీ కల్యాణం నిర్వహించారు. నగరంలోని గణపతి సచ్చిదానంద స్వామి ఆశ్రమంలో అర్చకులు గౌరి కల్యాణం వైభవంగా నిర్వహించారు. దివ్యాదత్త విజయనంద దేవిదాస్ స్వామిజీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. నగరంలోని కంఠేశ్వర్‌లో దీపారాధన చేశారు.

శంభుని గుడిలో..

శంభుని గుడిలో ఆలయ చైర్మన్ గాండ్ల లింగం ఆకాశ దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు దీపోత్సవం నిర్వహించారు.



కంఠేశ్వర్ ఆలయంలో పూల అలంకరణలో స్వామివారు



శంభునిగుడిలో ఆకాశ దీపారాధన చేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు



బర్ధిపూర్ గ్రామంలో తులసీపూజలు నిర్వహిస్తున్న మహిళలు



కంఠేశ్వర్ ఆలయంలో దీపాలను వెలిగిస్తున్న భక్తులు

ఘనంగా గురునానక్ జయంతి

నిజామాబాద్ సిటీ: నగరంలోని గాజుల్‌పేట్ ప్రధాన గురుద్వార్‌లో సోమవారం గురునానక్ జయంతిని సిక్కులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గురుద్వార్ నుంచి గాంధీచౌక్ వరకు, అక్కడి నుంచి తిరిగి గురుద్వార్ వరకు శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో సిక్కు యువకులు చేసిన విన్యాసాలు అకట్టుకున్నాయి. గురుద్వార్‌లో మతపెద్దలు గురుగ్రంథ్‌ను పఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళాకారులు భజనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. గురుద్వార్ గ్రంథీ అధ్యక్షుడు రజ్జుసింగ్, కార్యదర్శి గోవింద్‌సింగ్, దర్శన్‌సింగ్, కృపాల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.



గురుద్వార్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



శోభాయాత్రలో పాల్గొన్న సిక్కులు

ఆర్థికసాయం అందజేత

నిజామాబాద్‌నాగారం: ఆలూరు మండలం రాంచంద్రపల్లికి చెందిన మగ్గిడి సాగర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. దీంతో బాధిత కుటుంబానికి సోమవారం నగరానికి చెందిన శ్రీలక్ష్మీ చేయూత సేవా సమితి సభ్యులు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. వంగల రమణాచారి, చిలుముల భూషన్‌చారి, లక్ష్మన్, వేణుగోపాల్ రావు, పూర్ణచందర్ పాల్గొన్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో ఐదు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం స్థానిక స్మశానవాటికలో మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సభ్యులు కాసుల సాయితేజ జయదేవ్ తదితరులు ఉన్నారు.

ముగిసిన సీతారామచంద్రస్వామి పవిత్రోత్సవాలు



నిజామాబాద్ సిటీ: నగరంలోని రామాలయంలో సోమవారం సీతారామచంద్ర స్వామి పవిత్రోత్సవాలు ఘనంగా ముగిశాయి. నాలుగు రోజుల పాటు పవిత్రోత్సవాలు వైభవంగా జరుగగా వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. చివరిరోజు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి భక్తులకు ప్రవచనాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. అర్చకులు మురళీ స్వామి, కృష్ణామాచారి స్వామి, సుదర్శన్ స్వామి, రామాస్వామి, కందలై నరసింహమూర్తి, వరుణ్ స్వామి, శ్రీ మన్నారాయణ, నవీన్ స్వామి, వర్షేష్, గోవర్ధన్ స్వామి, ఆలయ కమిటి చైర్‌పర్సన్ సరళ మహేంధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శోభా నవీన్‌రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	15	30	గాజరుగడ్డ	40	60
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	40	60	దోసకాయ	20	40
దొండకాయ	15	30	ఆలుగడ్డ	16	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	20	40
కాకరకాయ	30	60	గోబిపువ్వు	30	50
వంకాయ	10	20	బీట్‌రూట్	30	60
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	40	60
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	20	40
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,700	వెండి (కిలో)	79,000
22 క్యారెట్స్	57,812		

- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

ఆశీర్వదించండి.. సేవకుడిలా పని చేస్తా



దూస్‌గాంలో మాట్లాడుతున్న దినేష్‌కుమార్

డిచ్‌పల్లి: ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే, ప్రజలకు సేవకుడిలాగా పని చేస్తానని రూరల్ బీజేపీ అభ్యర్థి కులాచారి దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని ముల్లంగి(ఐ), నడిమితండా, నక్కలగుట్ట తండా, గొల్లమాట్‌తండా, దూస్‌గాం, ఖిల్లా డిచ్‌పల్లి, బీబీపూర్, బీబీపూర్‌తండా, అవుసుల తండా, కమలాపూర్, నర్సింగాపూర్, రాంపూర్ గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో డప్పు వాయిద్యాలు, మంగళహారతులు, చేపల వలతో ప్రజలు దినేష్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దినేష్‌కుమార్ మాట్లాడుతూ.. తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే ఏ ఒక్క గ్రామం ముంపుకు గురికాకుండా మంచిప్ప ప్రాజెక్టును పూర్తి చేయించి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తానని హామీ ఇచ్చారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-2 ఆదికేశవ(తెలుగు)-10.40,1.35 7.25,10.30
సౌండ్ పార్టీ(తెలుగు)-4.30

స్క్రీన్-3 కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.35, 4.25,7.40,10.25
మంగళవారం(తెలుగు)-1.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.30
కీడా కోలా(తెలుగు)-1.30
ఆదికేశవ(తెలుగు)- 4.10,10.25
టైగర్-3(హిందీ)-7.00

స్క్రీన్-2 కోటా బొమ్మాళి పీఎస్(తెలుగు)-10.00, 1.00,7.10,10.10
మంగళవారం(తెలుగు)-4.00

స్క్రీన్-3 టైగర్-3(హిందీ)-12.25,3.50
పర్‌ఫ్యూమ్(తెలుగు)-7.15
మంగళవారం(తెలుగు)-10.10

స్క్రీన్-4 సౌండ్ పార్టీ(తెలుగు)-1.45
మాధవే మధుసూదనా(తెలుగు)-4.30
నెపోలియన్(ఇంగ్లీష్)-9.50

దేవి ఆదికేశవ(తెలుగు)

నటరాజ్ కోట బొమ్మాళి పీఎస్(తెలుగు)

లలితామహల్ భగవంత్ కేసరి(తెలుగు)

విజయ్ మంగళవారం(తెలుగు)